తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
శనివారం
13 జులై 2024
పేజీలు : 08
Follow :

# సమస్యల సుడిగుండంలో కస్తూర్బా పాఠశాల

- గదులు సరిపోక నరకం చూస్తున్న విద్యార్థులు?
- అదనంగా ఇంటర్ కళాశాలను ఏర్పాటు చేయడంతో సమస్యలు మరింత అధికం?
- మౌలిక వసతులు లేక నిత్యం సమస్యలతో పోరాడుతున్న విద్యార్థులు?
- కళాశాలను ఏర్పాటు చేశారు గానీ నూతన భవనం నిర్మించడం మర్చిపోయారు?
- ఇరుకైన గదులతో ఇబ్బందుల పాలవుతున్న విద్యార్థులు?



**మర్రిగూడ, జులై 12, జనం సాక్షి:** సమస్యల సుడిగుండంలో మర్రిగూడ కస్తూర్బా పాఠశాల, మర్రిగూడ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన కస్తూర్బా పాఠశాలలో గదులు సరిపోక నరకం చూస్తున్న విద్యార్థులు, 6 తరగతి నుండి 10 తరగతి వరకు విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది, అమ్మాయిల కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మిగతా 8లో..

### ప్రమాదాల నివారణకు వాహనదారులు
## బాధ్యతగా నడుచుకోవాలి

- రహదారులపై వాహనాలు ఆపితే కేసులు నమోదు
- ఆరు నెలలుగా 12955 కేసులు నమోదు
- సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లాలో ఎప్పటికప్పుడు ప్రణాళికతో పని చేస్తున్నామని, రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతిఒక్కరి బాధ్యత అని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ అన్నారు.తీవ్రమైన రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా అజాగ్రత్తతో ఎక్కడపడితే అక్కడ రోడ్డు వెంట పార్కింగ్ చేసిన వాహనాలే కారణమవుతున్నాయని అన్నారు.రహదారుల వెంట ఎక్కడపడితే అక్కడ వాహనాలు ఆపితే కేసులు నమోదు తప్పదని హెచ్చరించారు.రోడ్డు వెంట అనధికారిక పార్కింగ్ చేసిన వాహనాలపై గడిచిన 6 నెలల్లో జిల్లాలో 12955 కేసులు నమోదు చేశామని తెలిపారు.ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని, రోడ్లపై అజాగ్రత్తగా వాహనాలు నడపవద్దని అన్నారు.జాతీయ, రాష్ట్ర రహదారులపై నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని అన్నారు.సిబ్బంది అప్రమత్తంగా పని చేసి రోడ్ నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై ఎన్ఫోర్స్మెంట్ చేయాలని ఆదేశించారు.

# కల్లుగీత కార్మికులకు ఎన్నికలలోఇచ్చిన హామీలు అమలు చేయాలి

ఖమ్మం అర్బన్,జులై 12((జనంసాక్షి) ప్రమాద నివారణకు సేఫ్టీ మోకులు తక్షణమే ఇవ్వాలి.560 జీవో ప్రకారం ప్రతి సొసైటీ కి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలి.కల్లుగీత కార్మిక సంఘం ఖమ్మం జిల్లా కమిటీ డిమాండ్.రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఖమ్మంజిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది.ఈరోజు ఖమ్మం జిల్లా కేంద్రం మంచి కంటి ఫంక్షన్ హాల్ లో సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు బోడపట్ల సుదర్శన్ అధ్యక్షతన జరిగింది. దీనికి లిముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఎక్సైజ్ శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు గారికి, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గారికి రాష్ట్ర ప్రతినిధి బృందం ఇప్పటికే రెండుసార్లు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కానీ ఎలాంటి పురోగతి లేదన్నారు. వృత్తిలో ప్రమాదం వలన వందలాదిమంది గీత కార్మికులు చెట్టు పై నుండి పడి చనిపోవడం, వికలాంగులు కావడం జరుగుతుంది. ఇప్పటికే 520 మంది ప్రమాదానికి గురయ్యారు వీరిలో 76 మంది చనిపోయారంటే ఎంత ప్రమాదమో అర్థం చేసుకోవచ్చు. వీటి నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. టాడి కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం ఐఏఎస్ గారి చొరవతో సేఫ్టీ రోప్ 2022 లో యాదగిరిగుట్టలో రూపొందినప్పటికీ గత ప్రభుత్వం ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం కూడా జాప్యం చేస్తుంది. తక్షణమే ఇచ్చి గీత కార్మికులకు ప్రాణ రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు పది లక్షలు రూపాయలు ఎక్స్ గ్రేషియా నెలరోజుల లోపు ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అయినా ఇప్పటివరకు ఎవరికీ ఇవ్వలేదు.ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదు. మెడికల్ బోర్డు విధానం తొలగించలేదు. ఎక్సైజ్ మినిస్టర్ జూపల్లి కృష్ణారావు గారు తక్షణమే వీటిపై స్పందించాలి. టాడి కార్పొరేషన్ నుండి



ఇచ్చే తక్షణ సహాయం తీవ్ర జాప్యం జరిగింది వాటిని వెంటనే అందివ్వాలి. బడ్జెట్లో గీత కార్మికుల సంక్షేమానికి కేటాయించిన 22.20 కోట్ల రూపాయలతో నిర్మించిన నీరా కేఫ్ ని ఎలాంటి సంబంధం లేని టూరిజం డిపార్ట్మెంట్ నుంచి తొలగించి టాడి కార్పొరేషన్ కి అప్పగించాలి అన్నారు. ప్రతి జిల్లాలో నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమ ఏర్పాటు చేసి యువతి యువకులకు ఉపాధి కల్పించాలి అన్నారు.చెట్ల పెంపకానికి ప్రతి సొసైటీకి జీవో నెంబర్ 560 ప్రకారం 5 ఎకరాల చొప్పున భూమి ఇవ్వాలి. ఖమ్మం జిల్లా ముత్తగూడెం గ్రామంలో ప్రభుత్వ భూమిలో తాటి ఈత చెట్లు నాటి కబ్జాలో ఉన్న కల్లు గీత సొసైటీకి భూమి హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సర్వాయి పాపన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఆగస్టు 18 లోపు నిర్మించాలి. జనగామ జిల్లాకు పాపన్న పేరు పెట్టాలి.50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికుని కి 4,000 రూపాయల పెన్షన్ ఇవ్వాలి. జిల్లా ప్రధాన కార్యదర్శి, గాలి మాట్లాడుతూ జిల్లాలో తాటి ఉత్పత్తుల పరిశ్రమను ఏర్పాటు చేసి గీత కార్మికులకు ఉపాధి కల్పించాలి అన్నారు.ప్రమాద నివారణకు సేఫ్టీ మోకులు పంపిణీ కార్యక్రమం చేపట్టాలని ఏజెన్సీ ప్రాంతాలలో కల్లు సొసైటీలను పునరుద్ధరించాలని అన్నారు. ఆగస్టు రెండు నుండి 18 వరకు జిల్లాలో అమరుల యాదిలో కార్యక్రమం చేపడుతున్నామని దానిని జయప్రదం చేయాలని జిల్లా ప్రజలకు , గీతా కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ సమావేశంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు కొండం కరుణాకర్ మోటపోతుల వెంకటేశ్వర్లు కాసాని రమేష్ మొక్క నాగేశ్వరరావు బోల్లి కొండ పాపయ్య రెడ్డి మల్ల వెంకటయ్య శ వ గాని ఉపేందర్ మరికంటి శ్రీనివాసరావు ఆలూరి కోటయ్య నాయుడు ఎంకన్న మద్దెల పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.



# చెట్లు లేకుంటే మానవ మనుగడ లేదు

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
చెట్లు లేకుంటే మానవ మనుగడ లేదని, చెట్లు లేకపోవడం వలన వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ చౌరస్తా నుంచి పొట్టి శ్రీరాములు సెంటర్ వరకు రోడ్డుకు ఇరుపక్కలా చెట్లు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ సిఎం కేసీఆర్ మానస పుత్రకైన హరితహారం కార్యక్రమం సూర్యాపేట పట్టణంలో విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు.వనమహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.జిల్లాలో, పట్టణంలో అత్యధికమైన చెట్లను నాటి ప్రకృతిని పచ్చదనంగా చేసిన ఘనత మాజీ మంత్రి,ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. సూర్యాపేట పట్టణ ప్రజలు ప్రతి ఒక్కరూ వారి ఇంటి ముందు మొక్కను నాటి దాన్ని కాపాడుతూ ఇంటి చుట్టుపక్కల ఉన్న మొక్కలు కూడా కాపాడుతూ పచ్చదనాన్ని పెంపొందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, కౌన్సిలర్ వెలుగు వెంకన్న, కో ఆప్షన్ మెంబర్ వెంపటి సురేష్, ఈఈ జీడికే ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, అసిస్టెంట్ ఇంజనీర్ వరుణ్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సిహెచ్ శివప్రసాద్, ఎఫ్ఆర్ఓ వసుంధర, టిఎస్ఎం శ్వేత, సిఓ సువర్ణ, ఆర్పీలు, సానిటేషన్ సిబ్బంది, నర్సరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలతో సెల్ఫ్ కాన్ఫిడెన్స్ తో ముందుకు వెళ్లాలి




నేరేడుచర్ల( జనంసాక్షి) :
నేటి ఆధునిక జీవన విధానంలో విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలతో సెల్ఫ్ కాంప్లెక్స్ తో ముందుకు వెళ్లాలని ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ నేరేడుచర్ల హరివిల్లు క్లబ్ ప్రెసిడెంట్ ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ వీరవెల్లి శ్రీలత అన్నారు. నేరేడుచర్ల మండలం రామగిరి మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల గర్ల్స్ పాఠశాల నందు శుక్రవారం విద్యార్థిని లకు సెల్ఫ్ కాన్ఫిడెన్స్ పై మోటివేషన్ క్లాస్ నిర్వహించారు.నేటి సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలపై బాలికలు ముందుకు ఎలా వెళ్లాలి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్ ని ఎలా పెంపొందించుకోవాలి,టైం మేనేజ్మెంట్ గోల్ సెట్టింగ్ తదితర అంశాల పైన బాలికలకు అవగాహన కల్పించారు.విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ముందు భవిష్యత్తుని ఎలా నిర్ణయించుకోవాలి ఒక అవగాహన గురించి వారి యొక్క ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకున్నారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ అనుకరణ,టీచర్స్ ధనలక్ష్మి శోభ ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలను చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి

**- చేతివృత్తిదారుల దుకాణాలను తొలగించే చర్య సరైనది కాదు**

**- మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేత**

హుజూర్ నగర్ జూలై 12 (జనంసాక్షి):
ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలను చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని, చేతి వృత్తిదారుల దుకాణాలను తొలగించడం సరైన విధానం కాదని రజక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని కోరారు. శుక్రవారం హుజూర్ నగర్ పట్టణంలోని రజక సోదరులు, సోదరీమణులు అంతా కలిసి గురువారం పీర్ల చావిడి వద్ద జరిగిన ఘటనకు నిరసనగా మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం రజక సంఘం నాయకులు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా చేతి వృత్తి నే నమ్ముకుని జీవిస్తున్న కుటుంబాలను ఎలాంటి సమాచారం లేకుండా జెసిబిలతో కూల గొట్టడానికి పూనుకోవడం సరైన విధానం కాదన్నారు. అక్రమార్కుల నుండి కబ్జాలకు గురవుతున్న స్థలాలను పరిరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో రజక నాయకులు దుగ్గి బ్రహ్మం, రేపాకుల మురళి, ఇందిరాల రాంబాబు, గూడెపు దీప, ఇందిరాల పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూర్ నూతన ఎస్సై కృష్ణయ్యని మర్యాదపూర్వకంగా

**కలిసిన:జర్నలిస్ట్ మేడి స్వామి మౌర్య**




ఆత్మకూర్ (ఎం) జులై 12 (జనంసాక్షి)
ఆత్మకూర్ ఎం పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సైగా కృష్ణయ్య బాధ్యతలు తీసుకున్నారు ఈ సందర్భంగా రిపోర్టర్ మేడి స్వామి వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## టి ఎం ఆర్ పి ఎస్ పెన్ పహాడ్ మండల నూతన అధ్యక్షుని ఎన్నిక

పెన్ పహాడ్,జులై 12 (జనం సాక్షి) :
మండల కేంద్రంలో నీ టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ ఆదేశాల మేరకు మండల అధ్యక్షులుగా నకరికంటి రాంబాబు మాదిగను ఏకగ్రీవంగా నియమిస్తున్నట్లు సూర్యాపేట జిల్లా టి ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కత్తి ఉపేందర్ మాదిగ నియామక పత్రాన్ని అందించడం జరిగింది, టి ఎమ్మార్పీఎస్ ముఖ్య ఉద్దేశం ఏబిసిడి వర్గీకరణ అంబేద్కర్ అభయ హస్తం కింద ప్రతి మాదిగ కుటుంబానికి 12 లక్షల రూపాయలు ఇవ్వాలని 2009 విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలని పరిశుద్ధ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రకటించాలని మాదిగ సంఘాల ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించి,ఇల్లు నిర్మించాలనీ అన్నారు, అదేవిధంగా వికలాంగులకు ?7000 ఇవ్వాలని సదా లక్ష్మమ్మ విగ్రహాన్ని హైదరాబాదులో ట్యాంక్ బండపై నిర్మించాలి, చెప్పులు కుట్టే మాదిగలకు ఐదు వేల పెన్షన్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమానికి టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కత్తి రవీందర్ మాదిగ టి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఒగ్గు వెంకన్న మాదిగ జిల్లా కార్యదర్శి మామిడి సైదులు మాదిగ మీసాల లచ్చయ్య మాదిగ, నకరికంటి రాంబాబు మాదిగ, నకిరేకంటి సతీష్ మాదిగ, జిల్లా నాయకులు ఒగ్గు రాజు మాదిగ, మామిడి ప్రభాకర్ మాదిగ, అఖిల్, లోకేష్, సిద్దు, శ్రవణ్, అశోక్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు...



## ఆసత్య ప్రచారాలు నమ్మవద్దు

### యువకుడిపై దాడి ఘటనలో అన్ని కోణాల్లో దర్యాప్తు

### -సూర్యాపేట డీఎస్పీ రవి



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి) :జిల్లా కేంద్రంలోని నిర్మల హస్పిటల్ రోడ్డులోని చర్చి సమీపంలో యువకుడిపై గురువారం రాత్రి దాడి జరిగిన ప్రదేశాన్ని ఎస్ఐ బాలకృష్ణతో కలిసి డీఎస్పీ రవి శుక్రవారం పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సంఘటన జరిగిన ప్రాంతాన్ని పరిశీలించడం జరిగిందని, ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.గంజాయి మత్తులో ఈ ఘటనకు పాల్పడ్డారా లేదా మరేదైనా కోణం దాగి ఉందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.ఇంకా పూర్తిగా నిర్ధారణ కాని ఈ సంఘటనకు సంబంధించిన విషయాలను సోషల్ మీడియాలో వైరల్ చేయవద్దని అన్నారు.త్వరలోనే ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు వెల్లడిస్తామని చెప్పారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని, గంజాయి మత్తులో దాడి చేసి ఉంటే అందుకు బాధ్యులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.గంజాయి సేవించినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## దీర్ఘకాలిక రుణాలు పొందిన వారికి చెక్కుల పంపిణీ

హుజూర్ నగర్ , జులై 12 (జనంసాక్షి):
పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం నందు పాలకవర్గ సమావేశం అధ్యక్షులు జక్కుల నరేందర్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో దీర్ఘకాలిక రుణాలు(గేదెలు) పొందినటువంటి యల్లావుల నాగలక్ష్మి (4,37,500), కుక్కడపు రామయ్య(4,50,000) లకు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కంచర్ల మధుసూదన్ రెడ్డి, డైరెక్టర్లు జక్కుల మల్లమ్మ, ఇందిరాల లక్ష్మీ, కందుల పద్మ, మీసాల శ్యాంసుందర్, గోసుల శ్రీను, కటారి శ్రీను, రాయల వెంకటేశ్వర్లు, దుగ్గి బ్రహ్మం, భూక్య లచ్చిరాం నాయక్ పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50% రాయితీ కల్పించాలి

**- బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్**

మునగాల, జూలై 12(జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన జర్నలిస్టులు ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల పిల్లలకు, ప్రైవేట్ విద్యాసంస్థలలో చదివే విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 50% ఫీజులో రాయితీ విధానాన్ని పకడ్బందీగా అమలు చేయాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో అర్ధరాత్రయినా జర్నలిస్టులు, సకల జనుల తెలంగాణ ఉద్యమం చేస్తుంటే ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా తెలంగాణ ఉద్యమాన్ని తారాస్థాయిలో ప్రజలను చైతన్యం చేసే విధంగా వార్త కథనాలు ప్రచురించి తెలంగాణ బ్రతుకు చిత్రాన్ని ఢిల్లీ స్థాయి వరకు చూపించి తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఎంతోమంది జర్నలిస్ట్ మిత్రులు తమ జీవితాలను త్యాగం చేశారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలతో పాటు పింఛన్ ను, ప్రభుత్వ పథకాలలో కూడా ప్రాధాన్యత ఇవ్వాలని, అక్రిడేషన్ తో సంబంధం లేకుండా అందరికీ ఫీజులో రాయితీ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా జిల్లా విద్యాధికారి స్పందించి ఫీజులో 50% రాయితీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి సంక్షేమ పథకాలు అమలు చేయాలని లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్ పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్ళనున్న ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు..



బూర్గంపహాడ్ జూలై 12 (జనంసాక్షి) :
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక ఎంపీపీ ఎస్ గాంధీనగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మావతి ఉపాధ్యాయులు జగన్ కి బదిలీ అయిన సందర్భంగా, గ్రామస్తులు, విద్యార్థులు ఘనమైన వీడ్కోలు పలికారు. ప్రమోషన్ పై పద్మావతి, బదిలీపై జగన్ వేర్వేరు పాఠశాలకు వెళుతున్న సందర్భంగా గ్రామస్తులు వారికి పూలమాల వేసి, పూలు, అక్షంతలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ వారు ఈ పాఠశాలకు చేసిన అభివృద్ధిని కొనియాడారు. 11 సంవత్సరములు జగన్, ఆరు సంవత్సరములు హెచ్ ఎం పద్మావతి సర్వీస్ చేసి ఎన్నో సేవలు అందించి పాఠశాల విద్యార్థులకు మంచి విద్యను అందించి, పాఠశాలకు మౌలిక వసతుల కల్పనలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదని చెబుతూ కన్నీటి పర్యంతం అయ్యారు. పాఠశాల నుంచి వదిలి వెళ్ళిపోతున్నారని చిన్నారులంతా ఎక్కి ఎక్కి ఏడ్చారు . చక్కగా చదువుకోవాలి మాపై ప్రేమ ఉంటే ఏడవద్దని ఉపాధ్యాయులు ఓదార్చారు. పాఠశాల మాజీ విద్యా కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణ, అంగన్వాడి టీచర్ రచన కృషితో అందంగా అలంకరణ ఏర్పాట్లు చేసి గ్రామస్తులు ఘనమైన వీడ్కోలు చెబుతూ, కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులకు శ్రీనివాస్ రావు, పద్మజా లకు ఘనమైన స్వాగతం తెలియజేశారు. గ్రామ యూత్ సంఘం నాయకులు చిరంజీవి మాట్లాడుతూ ఇద్దరు ఉపాధ్యాయులు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మధ్యాహ్న భోజన సిబ్బంది రాధా, గీత, రమాదేవి, కంప్యూటర్ ఉపాధ్యాయులు ప్రసన్న, రమ, అంగన్వాడీ టీచర్ రచన తల్లిదండ్రులు లక్ష్మి, కళ్యాణి, ప్రవీణ్ తదితరుడు పాల్గొన్నారు.

# చిట్యాల రేషన్ షాపుల ఆకస్మిక తనిఖీ

## రేషన్ బియ్యం అమ్మడం కొనడం నేరం - సివిల్ సప్లై అధికారులు



చిట్యాల జులై12(జనంసాక్షి):
ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న రేషన్ బియ్యాన్ని రేషన్ డీలర్లు అమ్మడం కొనడం అలాగే కార్డుదారులు బియ్యం అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ అధికారులు జ్యోతి,ఎస్ కే జావేధ్ లు తెలిపారు.జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్,జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు ఆదేశాలతో నల్లగొండ జిల్లా పౌరసరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు చిట్యాల పట్టణం మరియు గ్రామాలలోని పలు ప్రభుత్వ చౌక ధరల దుకాణం షాపుల్ని అకస్మిక తనిఖీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా రేషన్ దుకాణం దారులు రేషన్ బియ్యం కొనడం, అమ్మడం చేస్తే వారి యొక్క లైసెన్స్ ఆథరైజేషన్ రద్దు చేసి వారి పైన క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుందని హెచ్చరించారు. అదే విధంగా కార్డుదారులు బియ్యం అమ్ముకుంటే వారి యొక్క కార్డుని తొలగించడం జరుగుతుందని రేషన్ బియ్యం ఎక్కడైనా అమ్మడం కొనడం జరుగుతున్నట్లయితే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.వారి వెంట సివిల్ సప్లై ఆర్ఐ లింగస్వామి తదితరులున్నారు.

# బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు గ్రామస్థుల వీడ్కోలు




మునగాల, జూలై 12(జనంసాక్షి): మండల పరిధిలోని గణపవరం గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న ఎం. సిద్ధార్థ, వి. వీరయ్యలు బదిలీలు కావడంతో శుక్రవారం గ్రామంలోని విద్యార్థులు, అంగన్ వాడీ, ఆశా కార్యకర్తలు కలిసి వారికి ఘనంగా వీడ్కోలు తెలిపారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. సిద్ధార్థ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొక్కిరేణికి బదిలీ అవ్వగా, ఎస్.జి.టి వి. వీరయ్య దూదియాతండాలోని ప్రాథమిక పాఠశాలకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి చదివి అత్యున్నత స్థానాలకు ఎదిగి సొంతఊరుకు, పాఠశాలకు మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు.



## నేనావత్ రమేష్ నాయక్ మృతి బాధాకరం

## డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి

కొండమల్లేపల్లి జూలై 12 జనంసాక్షి
కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని చింతచెట్టు గ్రామ పంచాయతీ ఫుల్ సింగ్ తండకు చెందిన మండల యువజన కాంగ్రెస్ నాయకులు నేనావత్ రమేష్ నాయక్ మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి అనంతరం వారు మాట్లాడుతూ నేనావత్ రమేష్ నాయక్ మృతి చాలా బాధాకరం అని చిన్న వయసులోనే ఇలాంటి సంఘటనలు జరగడం విషాదకరమన్నారు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలి

## - మండల ప్రత్యేక అధికారిణి శిరీష



మునగాల, జూలై 12 (జనంసాక్షి):
ప్రతిఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలని మండల ప్రత్యేక అధికారిణి శిరీష ప్రజలను సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని బరాఖత్ గూడెం, కృష్ణానగర్ లో గల సంపదవనాలను పరిశీలించి, అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వనమహోత్సవంలో భాగంగా ప్రతిఒక్కరు భాద్యతగా మొక్కలు నాటి భావితరాలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. అంతేగాకుండా వర్షాకాలంలో పారిశుధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం ఆమె మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రమేష్ దీన్ దయాళ్, పంచాయితీ కార్యదర్శులు జి. వెంకటేశ్వర్లు, అనిత, ఫీల్డ్ అసిస్టెంట్ సులోచన, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించమంటే పోలీసులతో దాడులా..

## ప్రజాస్వామ్య తెలంగాణ అంటే ఇదేనా

## నిరుద్యోగ యువత బాధను అర్థం చేసుకోవడంలో ప్రభుత్వం విఫలం

## ప్రగతిశీల యువజన సంఘం పట్టణ కార్యదర్శి పగడాల శివ




భూదాన్ పోచంపల్లి, జూలై 12 (జనం సాక్షి):
గత ప్రభుత్వానికి భిన్నంగా ప్రజాస్వామ్య బద్ధమైన పాలన అందిస్తామని, ప్రజాస్వామ్య తెలంగాణ మా 7వ గ్యారెంటీ అని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మా బాధలు వినండి అని అడిగిన నిరుద్యోగులపై అమానుషంగా పోలీసులతో దాడులు చేయించడం దుర్మార్గమైన చర్య అని ప్రగతిశీల యువజన సంఘం (పి.వై.ఎల్.) పోచంపల్లి పట్టణ కార్యదర్శి పగడాల శివ అన్నారు. నిరుద్యోగుల పోరాటానికి మద్దతుగా పి.వై.ఎల్., పి.డి.ఎస్.యూ. పోచంపల్లి కమిటీ శుక్రవారం రోజున ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్లి తమ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వానికి భిన్నంగా మా పాలన ఉంటుంది అని, ప్రజా సమస్యల పరిష్కారానికి మేం కృషి చేస్తామని చెప్పి, డీ.ఎస్.సీ. పోస్టుపోన్ చేయండి అని పోరాడుతున్న నిరుద్యోగులపై పోలీసులతో దాడులు చేయించారని, ప్రజాస్వామ్య తెలంగాణ అంటే ఇదేనా అని ప్రశ్నించారు. టెట్ పరీక్షకి, డీ.ఎస్.సి. కి మధ్య సమయం ఇవ్వాలని , సిలబస్ ఎక్కువ ఉండడం,తక్కువ సమయం వల్ల నష్టపోతామని వాపోతున్న నిరుద్యోగ యువత బాధను అర్థం చేసుకోవడంలో ప్రభుత్వం విఫలం అయిందని, ఇన్ని ఉద్యోగాలు వేసాం అని గొప్పలు చెప్పుకోవడం ముఖ్యం కాదనీ, నిరుద్యోగులకు న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యత అని, ఇప్పటికైనా మీ ఒంటెద్దు పోకడలు మానుకొని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మీ నిర్ణయాలు ఉండాలని, ఎవరైతే ఉస్మానియాలో నిరుద్యోగులపై దాడి చేశారో ఆ పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని, ప్రభుత్వం నిరుద్యోగ యువతకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాధుల శ్రీకాంత్, రాచకొండ ఉదయ్, వెంకటేష్, నర్సింహులు, ఆరె. ఉదయ్, బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మేకల దొంగలకు జరిమాన విధించిన జడ్జి

రామన్నపేట, జులై 12 (జనంసాక్షి)
మోత్కూరు మండలంలోని ముసిపట్ల గ్రామానికి చెందిన బూషపాక పురుషోత్తం (25), షాకపురం నవీన్ (25) లు మోత్కూరు మండలం బుజిలాపురం, పాటిమట్ల గ్రామాల్లో మేకపోతు లను దొంగతనం చేసి 2022లో అరెస్టయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసారు. దొంగతనానికి సంబంధించిన సాక్ష్యాలను పోలీసులు రామన్నపేట కోర్టులో ప్రవేశపెట్టారు. రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రదీప్ కేసు విచారణ చేసి, పోలీసులు ప్రవేశపెట్టిన సాక్ష్యాధారాల ఆధారంగా ఐపి సీ సెక్షన్ 380 ప్రకారం దోషులు ఇద్దరికీ 12 వేల రూపాయలు జరిమానా (ఒక్కొక్కరికి 6 వేల రూపాయల చొప్పున) విధిస్తూ గురువారం తీర్పు ఇచ్చారు.



# ప్రభుత్వ స్కూల్స్ నందు బ్యాటరీలను చోరీ చేస్తున్న నలుగురు దొంగలు అరెస్ట్ : నల్గొండ డియస్పీ శివరాం రెడ్డి

నల్గొండ టౌన్, జులై 12 (జనంసాక్షి):
నల్గొండ జిల్లాలో ప్రభుత్వం పేద విధ్యార్ధులకి కంప్యూటర్ పరిజ్ఞానం మరియు డిజిటల్ క్లాస్సెస్ విధ్యను అంధించాలనే మంచి ఉద్దేశముతో ప్రభుత్వ స్కూల్స్ కి కంప్యూటర్ పరికరాలతో పాటు వాటి నిర్వహణ కొరకు విలువైన బ్యాటరీలను అంధచేసినాది. ఇట్టి బ్యాటరీలను నల్గొండ జిల్లాలో గత కొంత కాలముగా వరుసగా చోరీ చేస్తుండగా జిల్లా విధ్యాశాఖ అధికారుల పిర్యాధుల మేరకు నల్గొండ జిల్లా ఎస్.పి. శరత్ చంధ్ర పవార్ ప్రత్యేక దృష్టి సారించి జిల్లా పోలీసు మరియు నేర విభాగములో పని చేయుచున్న పోలీసు అధికారులకి కీలక ఆధేశాలు జారీ చేసినారు. వీరి వద్ద నుండి 17 నేరాలకి సంబంధించి 7.18 లక్షల విలువ చేసే 100 బ్యాటరీలు, ఒక ట్రాలీ ఆటో మరియు రెండు సెల్ ఫోన్లు స్వాధీనం.అనుకున్న ప్రకారముగా ఈరోజు అనగా తెధి.12-07-2024 న తెల్లవారుజమున సుమారు 5 గంటల ప్రాంతములో పక్క సమాచారముతో నల్గొండ సి.సి.ఎస్ మరియు శాలిగౌరారం పోలీసులు సంయుక్తముగా కలిసి నక్రేకల్ నుండి శాలి గౌరారం మీధుగా హైదరాబాద్ కు బ్యాటరీల లోడ్ తో వెళ్ళుచున్న TS-01-UA-2466 నంబర్ గల APE ట్రాలీ ఆటోనీ శాలిగౌరారం గ్రామ పరిధి లోని X μμ రోడ్ లో ఆపీ అంధులో ఉన్న ఆటో డ్రైవరుతో పాటు మరొక వ్యక్తినీ ఆధుపులోనికి తీసుకోనీ విచారించగా ఇట్టి బ్యాటరీలను నల్గొండ మరియు సూర్యపేట జిల్లాలో ప్రభుత్వ స్కూల్ లలో చోరీ చేసినాము అని తెలిపినారు. పట్టుబడిన ఇరువురు నేరస్థులు ఇచ్చిన సమాచారము మేరకు నక్రేకల్ పట్టణములో మరొక దొంగల ముఠాలోని ఇద్దరు సభ్యులను ఆధుపులోనికి తీసుకొని వారి ఇంటి వద్ద ఉన్న చోరీ చేసిన బ్యాటరీలను స్వాధీన పరుచుకోవడమైనాధి. పైనా పట్టుబడిన నేరస్థులు మరియు పరారీలో ఉన్న నేరస్థులు అంధరు ఒకే కులానికి చెంధీన వారు మరియు ఒకరికినొకరు బంధువులు అవుతారు. పట్టుబడిన మరియు పరారీలో ఉన్న నేరస్థులు అంధరు నక్రేకల్ పట్టణానికి చెంధినవారు. పట్టుబడిన రెండు ముఠా సభ్యులు గతములో నల్గొండ , సూర్యపేట మరియు మహబూబాద్ జిల్లాలో చోరీ నేరము చేసి పట్టుబడి జైలుకు వెళ్ళి వచ్చినారు. పట్టుబడిన నేరస్థులు గతములో జైలుకు వెళ్ళినా తమ పరివర్తన మార్చు కొనకపోగా, తిరిగి కుటుంభ సభ్యులతో సహ ప్రభుత్వ స్కూల్స్ నంధు బ్యాటరీలను చోరీ చేయాలనీ నిర్ణయించుకున్నారు. అనుకున్న ప్రకారముగా నేరస్థులు కుటుంభ సబ్యులతో సహ రెండు ముఠాలుగా విడిపోయి నల్గొండ మరియు సూర్యపేట్ జిల్లాలో వరుస చోరీ నేరాలు చేసినారు. నేరస్థులు నల్గొండ జిల్లాలో కట్టంగూరు, శాలి గౌరారాం, కేతేపల్లి, నక్రేకల్ , తిప్పర్తి, మడ్గులపల్లి మరియు సూర్యపేట్ జిల్లాలో సూర్యపేట్ రూరల్, చివ్వెంల , ఆత్మకూర్ ( ఎస్ ) , అర్వపల్లి పోలీసు స్టేషన్ పరిధిలలోని పలు గ్రామలలో 17 ప్రభుత్వ స్కూల్స్ నంధు వరుస బ్యాటరీ చోరీ నేరాలు చేస్తూ పట్టుబడినారు.ఇట్టి ముఠా సభ్యులను పట్టుకోవడములో నల్గొండ సి.సి.ఎస ఇన్స్పెక్టర్ శ్రీ.ఎమ్.జితేంధర్ రెడ్డి ఆద్వర్యములో .పి. రాజశేఖర్ ఇన్స్పెక్టర్ నక్రేకల్, కె.కొండల్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ శాలిగౌరారం,డి. సైదులు ఎస్.ఐ శాలిగౌరారం, గోపి కృష్ణ యస్.ఐ, మొగిలయ్య యస్.ఐ మరియు సిబ్బంధి,జి. విష్ణు వర్ధనగిరి,లింగా రెడ్డి, శ్రీధర్ రెడ్డి మరియు ఇతర సిబ్బంది సహకారముతో నేరస్థులను పట్టుకోవడం జరిగినధి. ఇట్టి ముఠా సభ్యులను పట్టుకోవడములో ప్రతిభ కనబర్చిన సిబ్బందినీ జిల్లా ఎస్.పి ప్రత్యేకముగా అభినంధిచినారు.






## కోపరేటివ్ బ్యాంకు సేవలను అందరూ వినియోగించుకోవాలి

### డిసిసిబి వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి

చిట్యాల జూలై 13(జనం సాక్షి):
చిట్యాల పట్టణంలో కో-ఆపరేటివ్ బ్యాంక్ ని శుక్రవారం నాడు సందర్శించిన డిసిసిబి వైస్ చైర్మన్ ఎసిరెడ్డి దయాకర్ రెడ్డి బ్యాంకు నిర్వాహనను పరిశీలించి డిపాజిట్ లోన్ గురించి బ్యాంకులో ఉన్న ఖాతాల గురించి బ్యాంకు మేనేజర్ కె అశోక్ ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ కోఆపరేటివ్ బ్యాంకు రైతు ప్రయోజనాలకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తుందని అలాగే ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తుందని అన్నారు మిగతా బ్యాంకులో లాగానే కోపరేటివ్ బ్యాంకులో లావాదేవిలు నిర్వహించవచ్చు అన్నారు బంగారంపై రుణాలను ఎలాంటి ప్రాసెసింగ్ చార్జర్ లేకుండా అత్యధిక రుణాలు వ్యవసాయదారులకు గ్రామాల్లో గృహ నిర్మాణాలకు తక్కువ వడ్డీకే రుణాలు మంజూరు చేయబడతాయని అన్నారు ఇతర బ్యాంకులకు కంటే ఫిక్స్ డిపాజిట్లు పై అత్యధిక వడ్డీ ఇవ్వబడును అని అన్నారు ఫిక్స్ చేసేవారికి ప్రయోజనం కలుగుతుందన్నారు కోపరేటివ్ బ్యాంక్ సేవలను అందరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ శబానా,నాగరాణి,అశ్విని,రవిచంద్ర రాజ మల్లయ్య,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ పైప్ లీకేజీ తో వృధాగా పోతున్న నీరు

చింతపల్లి జూలై 12(జనంసాక్షి)
మిషన్ భగీరథ పైల్లైన్ లీకేజీతో నీరు వృధా పోతున్నా సంబంధిత అధికారులకు, పట్టింపు లేదని గ్రామ ప్రజలు ఆరోపించారు. గ్రామస్థులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం చింతపల్లి మండల కేంద్రంలోని రాజా రాజేశ్వరీ దేవాలయం, శాస్మన వాటిక వద్ద మిషన్ భగీరథ పైల్ లైన్ లీక్ కావడంతో రోడ్డుపై తాగునీరు వృధాగా పోతుందిఅని గ్రామస్తులు వెల్లడించారు. భగీరథ పైప్లైన్ లీకేజి అవుతున్న సంబంధిత అధికారులు, తక్షణమే స్పందించి లీకేజీ అరికట్టి మళ్లీ పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు పూర్తి జాగ్రత్తలు చేపట్టేలా స్థానికులు దృష్టి సారించాలని ప్రజలు కోరుకుంటున్నారు.



## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం



చింతపల్లి జూలై 12 (జనంసాక్షి):
చింతపల్లి మండలం తీదేడు గ్రామంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పదోన్నతి, బదిలీపై వెళ్లిన ఉపాద్యాయులకు వీడుకోలు సమావేశం ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యా యులు సురేందర్ అధ్యక్షత సమావేశం నిర్వహించారు. బదిలీ పైన వెళ్లిన ఉపాద్యా యులు :పెద్దన్న,పద్మా చారి, సత్యవతి, మనోహర్, మధు,ప్రవీణ్,రవి తీదేడు ఉపాధ్యా యులు, గ్రామపెద్దలు,విద్యార్థులు తదితరులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్ ,మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి, గ్రామ పెద్దలు మద్రు పాండురంగారావు,మాజీ సర్పంచ్ లు దాసరి శ్రీనివాస్ యాదవ్, రావు వెంకట నర్సింహ రావు,కాయితి శ్రీనివాస్ రెడ్డి,ఉపాధ్యాయులు వాసుదేవ రెడ్డి, శ్రీరాములు, ఉపాధ్యాయులు, సన్మాన గ్రహీతలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి నీ పరామర్శించిన దైదా రవీందర్



చిట్యాల జూలై 12 (జనంసాక్షి):
చిట్యాల మండలం చినకాపర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ స్వామి ఇటీవల అనారోగ్యానికి గురవడంతో ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న అయన ను పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్ ఆయనకు మనోధైర్యాన్ని తెలిసి అన్ని విధాల కుటుంబంను ఆదుకుంటామని తెలిపారు.చినకాపర్తి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వెంకన్న కిషోర్ రుద్రారపు లక్ష్మయ్య మామిడి నాగేష్ చుక్క గణేష్ దేశపాక మధు మామిడి స్వామి కొండ శంకర్ మహమ్మద్ ఉమర్ తిరుమల బాలరాజు అన్నెపు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## పచ్చని చెట్లతోనే స్వచ్ఛమైన ఆక్సిజన్ లభిస్తుంది : ఆనంద్ రెడ్డి

కొండమల్లేపల్లి జూలై 12 జనం సాక్షి :
కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని సాగర్ రోడ్ లో గల రెయిన్ బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం వనమహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు అనంతరం విద్యార్థులు చెట్లని నాటడం జరిగింది విద్యార్థులు చెట్లను పెంచడం వలన కలిగే ప్రయోజనాలను మరియు చెట్లను నరకడం వలన కలిగే నష్టాలను నృత్య రూపంలో నాటిక రూపంలో వివరించారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని పట్టణాలు నగరాలు గ్రామీణ ప్రాంతాల్లో పచ్చదనం పరచుకుంటే జీవ వైవిధ్యంలో సమతుల్యత సాధించవచ్చు అని పట్టణీకరణ, పరిశ్రమల కాలుష్యం కారణంగా దెబ్బ తింటున్న పర్యావరణానికి రక్షణకవచం ఏర్పడు తుందని వాతావరణంలో ఆక్సిజన్ స్థాయి పెంచడం ద్వారా ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించవచ్చు అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఫర్హీన్ సుల్తానా, ఉపాధ్యాయులు బాలయ్య, సుష్మ, శ్రీలత, సంధ్య, సువర్ణ, ఉమా, శైలజ, నాగమణి, నికిత, నిరీక్షణ, కళ్యాణి, రాధిక, విజయ లక్ష్మి, ధనమ్మ, కీర్తి, ధనలక్ష్మి, అనంతలక్ష్మి, మాధవి, సుజాత, శోభారాణి, దీపిక, శోభారాణి, సరస్వతి, స్వాతి, సరిత పాల్గొన్నారు.





## మెరుగైన ఉపాధి అవకాశాలను కనిపించడమే నాబార్డ్ లక్ష్యం

చంద్రుగొండ జులై 11 (జనంసాక్షి):
మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పించడం, తద్వారా గ్రామీణ ప్రాంత ప్రజల ఆర్థిక అభివృద్ధి ని పెంపొందించడం నా బార్డ్ లక్ష్యమని ఎఫ్ పి ఓ చైర్మన్ నాగభూషణం అన్నారు. శుక్రవారం నాబార్డ్ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని పంచాయతీలోని 20 మంది రైతులను సన్మానించారు. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కుటీర పరిశ్రమములు నెలకొల్పడం, చేతివృత్తుదాలకు శిక్షణ ఇచ్చి చక్కటి అవకాశాలను నాబార్డ్ కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ రవికుమార్, ఎఫ్ ఆర్ ఓ ఎల్లయ్య, ఎంపీటీసీ బొర్రా లలిత, నాయకులు దారం గోవింద్ రెడ్డి,బొజ్జ నాయక్, బొర్రా సురేష్, ఫజల్ తదితరులు హాజరయ్యారు.

## సంత స్థలం కేటాయించాలని డిఎల్పిఓ కు వినతి పత్రం అందజేత..

బూర్గంపహాడ్ జూలై 12 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గం పహాడ్ మండలం సారపాక మేజర్ పంచాయతీలోని సంతకి ప్రత్యేకమైన స్థలం కేటాయించాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో డి ఎల్ పి ఓ కి వినతి పత్రం అందజేశారు. సారపాక మేజర్ పంచాయతీలో సుమారు 50 వేల జనాభా ఉండి కనీసం సంత స్థలం, స్మశాన వాటిక, క్రీడామైదానం లేకపోవడం చాలా బాధాకరమని, దినదిన అభివృద్ధి చెందుతున్న కనీస వసతులు లేకపోవడం విడ్డూరంగా ఉందని, సంత గాంధీ నగర్ కనకదుర్గమ్మ గుడి బజార్లో ఎన్హెచ్ రోడ్డుపై నిర్వహించడం వ్యతిరేకిస్తూ అక్కడి నుండి సంత మార్చి వేరే విశాలమైన ప్రదేశంలో నిర్వహించాలని స్థానిక ప్రజలు అధికారులను డిమాండ్ చేశారు. సంత ఎన్ హెచ్ రోడ్డు ప్రక్కన నిర్వహించడం వలన చాలా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, గతంలో అదే ప్రదేశంలో యాక్సిడెంట్ అయ్యి ఇద్దరు ముగ్గురు చనిపోయారని, ఆ ప్రదేశాన్ని ఆక్సిడెంట్ జోన్ గా గుర్తించారని, అయినా అక్కడే సంత నిర్వహించడం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడమేనని అఖిలపక్షం వారు అధికారులపై మండిపడ్డారు. డి ఎల్ పి ఓ స్పందించి రెండు మూడు నెలల్లో మీకు శ్వాసక పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీ ఓ, గ్రామపంచాయతీ కార్యదర్శి, సారపాక అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ టి పూర్ణ చంద్ర



చిట్యాల జూలై 12 (జనం సాక్షి):
చిట్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను శుక్రవారం నాడు అడిషనల్ కలెక్టర్ టి పూర్ణ చంద్ర ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది వివరాలు అడిగి రిజిస్టర్స్ తనిఖీ చేశారు. రాబీస్ వ్యాక్సిన్ (కుక్క కాటు),చిన్న పిల్లల్ల వాక్సిన్ పరిశీలించారు. ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో ఉన్న ప్రజలు,అడ్మిట్ అయిన రోగుల తో మాట్లాడి అందుతున్న వైద్య సదుపాయాల గురించి తెలుసుకోని సంతృప్తి వ్యక్తం చేశారు.రానున్న సీజనల్ వ్యాదుల గురించి వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఆయన వెంట చిట్యాల మునిసిపల్ కమిషనర్ విరేందర్,వైద్యాధికారి డాక్టర్ సయ్యద్ అజార్ అహ్మద్, డాక్టర్ సత్యా నరేష్,సి హెచ్ శ్రీనివాస్ చక్రవర్తి,సుపర్వైజర్ నర్సమ్మ ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఉన్నారు.

## మత్స్య సహకార సంఘం చైర్మన్ను కలిసిన కల్లూరు ఎంపీపీ బిరవల్లి రఘు

కల్లూరు జూలై 12 (జనంసాక్షి)



తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకార సంఘం నూతన చైర్మన్ మెట్టు సాయి కుమార్ ను కల్లూరు ఎంపీపీ డాక్టర్ బీరవల్లి రఘు, వరంగల్ జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట శాస్త్రవేత్త జి ప్రభాకర్ హైదరాబాదులోని మత్స్య శాఖ ఛాంబర్ నందు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసిపోలోపకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చేప పిల్లల అభివృద్ధి, మత్స్య శాఖ అభివృద్ధి , మత్స్యకారుల సంక్షేమం తదితర.పలు అంశాలపై లిఖితపూర్వకంగా వినతి పత్రం.అందించడం జరిగింది. ఈ సందర్భంగా మెట్టు సాయికుమార్ సానుకూలంగా స్పందించి మత్స్యశాఖ సంబంధించిన సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని తన వంతు కృషి ,సహకారం అందిస్తానని హామీ ఇచ్చినట్లు ఎంపీపీ బీరవెల్లి రఘు తెలిపారు.

## బదిలీ ఉపాధ్యాయుల ఆత్మీయ కలయిక

చంద్రుగొండ జులై 12(జనంసాక్షి ):
చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసి సాధారణ బదిలీ, పదోన్నతులపై ఇతర ప్రాంతాలకు వెళ్లిన ఉపాధ్యాయుల ఆత్మీయ కలయిక శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వాజీద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి తోటి ఉపాధ్యాయులు పాల్గొని పాఠశాలలో అందించిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు. అనంతరం హెచ్ఎం వాజిద్ ను షాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ హెచ్ఎం కృష్ణకుమారి, ఎర్రగుంట పాఠశాల హెచ్ఎం ఆనంద్ కుమార్, ఉపాధ్యాయులు ఆదిలక్ష్మి, రాములు, మహేశ్వరి, కరుణ, రాధా కుమారి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్ఞాపికలను అందజేశారు.



## నాణ్యమైన వైద్య సేవలతో పేరు తెచ్చుకోవాలి డాక్టర్ జాస్తి సుబ్బారావు

కోదాడ రూరల్, జులై 12(జనంసాక్షి)
నగరాలకు ధీటుగా కోదాడలో అత్యాధునిక వైద్య పరికరాలతో కార్పొరేట్ స్థాయిలోసాయి సంజీవని న్యూరో సూపర్ స్పెషాలిటీ వైద్యశాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని కోదాడ పట్టణ సీనియర్ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్ లో డాక్టర్ సంజీవ్ కుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన సంజీవని న్యూరో సూపర్ స్పెషాలిటీ వైద్యశాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. వైద్య సేవలు పూర్తి వ్యాపార దృక్పథంతో కాక సేవా దృక్పథంతో ప్రజలకు సేవలు అందించాలన్నారు. నాణ్యమైన వైద్య సేవలతో సంజీవని న్యూరో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పేరు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు జూకురి అంజయ్య, మునిసిపల్ ఛైర్మన్ సామినేని ప్రమీల రమేశ్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మహబూబ్ జానీ,ప్రగతి నాగేశ్వరరావు, బొలిశెట్టి కృష్ణ య్య, డా.ఈవన్టీ ప్రసాద్, డా.రాఘవరావు,తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు బుక్స్ పంపిణీ



నేరేడుచర్ల (జనంసాక్షి) : నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేరేడుచర్ల పురపాలక పరిధిలోని శాంతినగర్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేయటం స్ఫూర్తిదాయకమన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో నిత్యం వ్రాత అంశాలు, తెలుగు హిందీ, ఇంగ్లీష్ భాషలను ధారాళంగా చదవడంలో ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, కౌన్సిలర్ సరిత, క్లబ్ ప్రధాన కార్యదర్శి జి. సైదిరెడ్డి, ఉపాధ్యక్షుడు కర్రీ సూర్యనారాయణ రెడ్డి,చిత్రం విశ్వనాథ్, ప్రధానోపాధ్యాయురాలు, పి.మానస, కె.అనసూయ, ఎండి మాజీదా తదితరులు పాల్గొన్నారు.

## 30 మంది విద్యార్థుకు డిక్షనరీలు పంపిణీ

### ఇంటర్నెట్ సౌకర్యం కోసం ఐదు వేలు వితరణ

కల్లూరు జూలై 12(జనం సాక్షి)
మండల పరిధిలోని చంద్రుపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు తోపుడు బండి ఫౌండేషన్ సంస్థ చైర్మన్ సాధిక్ ఆ లీ శుక్రవారం 30 మంది విద్యార్థులకు డిక్షనరీలు పంపిణీ చేశారు. అదేవిధంగా పాఠశాలకు ఇంటర్నెట్ సౌకర్యం కోసం ప్రధానోపాధ్యాయులకు 5వేలు వితరణగా అందజేశారు. ఎన్.ఎం.ఎం.ఎస్ ఉపకార వేతనాలకు ఎంపికైన పోతురాజు లక్ష్మి పవన్ సాయికి 5వేలు ప్రోత్సాహ బహుమతిగా అందజేశారు. పాఠశాలలో కంప్యూటర్ టీచర్ గా పని చేస్తున్న తిరుపతిరావుకు డీఎస్సీ మెటీరియల్ పంపిణీ చేశారు. త్వరలో 15 మంది పేద విద్యార్థులు సైకిల్, పాఠశాల విద్యార్థులకు కాపీరైట్స్ పుస్తకాలు బ్యాగులు పంపిణీ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు సాధిక్ ఆలీ కి.కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు యూనిఫాం అందజేత



చిట్యాల జూలై 12(జనం సాక్షి):
చిట్యాల మండలం లో పిట్టంపల్లి,పేరెపల్లి,బొంగోనిచెర్వు గ్రామల లో ఎంపీయుపీఏస్ పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులుకు ఆయా గ్రామాలలో ని అంగన్వాడీ విద్యార్థులకు హెటిరో ఫౌండేషన్ ఆధ్వర్యంలో హిండిస్ ఫార్మా యాజమాన్యం ప్రతి ఒక్కరికి 2 జతల యూనిఫాం,నోట్ బుక్స్, జామెట్రి బాక్స్,పెన్సిల్స్,కలర్ పెన్సిల్స్ తదితర స్టేషనరీ సామాగ్రి, ఒక స్కూల్ బ్యాగ్ తో హిండిస్ కంపెనీ హెచ్ ఆర్ లు సురేష్, కరుణాకర్ అందించడం జరిగింది. అనంతరం విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ మా కంపెనీ యాజమాన్యం అందించిన ఈ సౌకర్యాలను వినియోగించుకుని, బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, తద్వారా తమ భవిష్యత్తు ఉన్నతంగా మార్చుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా పిట్టంపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పంతంగి కరుణాకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల ల అభివృద్ధికి హేటీరో గ్రూప్ అందిస్తున్న చేయుత మరువ లేనిదని కొనియాడారు. కంపెనీ యాజమాన్యం కు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పేరెపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సులోచన,బొంగోనిచెర్వు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధనలక్ష్మి,ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు జయంతి మాల, దయాకర్,పాండు, సైదులు,సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ బలోపేత కోసం కృషి చేయాలి

## యూత్ కాంగ్రెస్ ఎన్నికల అధికారి కపిల్ దామోదర్

## పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి



**నల్గొండటౌన్, జులై 12(జనంసాక్షి):** యూత్ కాంగ్రెస్ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని యూత్ కాంగ్రెస్ ఎన్నికల అధికారి కపిల్ దామోదర్ అన్నారు. శుక్రవారం నల్గొండ లోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన యూత్ కాంగ్రెస్ కార్య కర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఇప్పటివరకు ఉన్న అన్ని కమిటీలను రద్దు చేయడం జరిగిందని తెలిపారు. యూత్ కాంగ్రెస్ కమిటీలో పోటీ చేయడానికి ఆసక్తి ఉన్నవారు విత్ ఐవైసీ యాప్ ద్వారా ఎన్నికలలో పోటీ చేయవచ్చని వివరించారు. 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు ఉన్నవారు పోటీ చేయడానికి అర్హులని వెల్లడించారు. ఓపెన్ సిస్టం ద్వారా ఎన్నిక నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 20 వరకు నామినేషన్, 22 నుంచి 26 వరకు స్క్రూటీని, 28న అభ్యర్థుల జాబితాను ప్రకటించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆగస్టు 5 నుంచి సెప్టెంబర్ 5 వరకు సభ్యత్వ నమోదు, ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడుతూ నాయకునిగా ఎదగడానికి యూత్ కాంగ్రెస్ మొదటి మెట్టని అన్నారు. ఎన్నికలలో పోటీ తత్వం పెరగాలని పేర్కొన్నారు. సభ్యత్వ నమోదులో నల్లగొండ జిల్లాను మొదటి స్థానంలో నిలపడంతో పాటు పార్టీని బలోపేతం చేయాలని యూత్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ ఇంచార్జి కోర్ర రాంసింగ్, నల్గొండ అసెంబ్లీ అధ్యక్షులు షేక్ జహంగీర్ బాబా, జనరల్ సెక్రటరీలు పుట్ట రాకేష్, మంచికంత సిద్ధార్థ, నల్గొండ టౌన్ అధ్యక్షులు గాలి నాగరాజు, ఉపాధ్యక్షులు నందిని,నల్గొండ మండల అధ్యక్షుడు కొప్పు నవీన్ గౌడ్, కనగల్ మండల అధ్యక్షుడు కుసుకుంట్ల రాజి రెడ్డి, మిర్యాలగూడ పట్టణ అధ్యక్షుడు అజార్, ప్రవీణ్, మామిడి కార్తీక్, పాదం అనిల్, వంశీ, పవన్ యాదవ్, సల్ల నరేష్ , మేరెడ్డి ప్రవీణ్ రెడ్డి, హరి ప్రసాద్,అజారుద్దీన్ పాల్గొన్నారు.

## కోదాడలో ప్రైవేట్ పాఠశాలలు

# దోపిడీకి అంతే లేదు

## కోదాడ నియోజకవర్గం బీసీ యువజన సంఘం నాయకుడు గడ్డం లక్ష్మీనారాయణ యాదవ్ డిమాండ్



**కోదాడ టౌన్ జూలై 12 (జనంసాక్షి):**
యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి.విద్యాలయాలను వ్యాపారం మారుస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఫిర్యాదు చేస్తేనే చర్యలు తీసు కుంటామని అధికారులు చెబుతున్నారు. అధికారులు మాత్రం ప్రైవేట్ పాఠశాలలో తనిఖీలు మాత్రం చేపట్టడం లేదు.ఒకవేళ తల్లిదండ్రులు అధికారులకు ఫిర్యాదు చేస్తే ఎక్కడ తమ పిల్లలను పాఠశాలల వారు ఇబ్బందులు పడతారని చెప్పకుండా గమ్మున ఉంటున్నారు.సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 250 ప్రైవేట్ పాఠశాలలు ఉంటే ఒక కోదాడ పట్టణంలో సుమారు 70 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి.కోదాడలో ఏ గల్లికి వెళ్లిన ప్రైవేట్ పాఠశాల కనిపిస్తుంది. పుస్తకాలను పాఠశాలలో విక్రయించకూడదని నిబంధనలు ఉన్న ప్పటికీ,పాఠశాలలో కాకుండా ప్రత్యేకంగా అద్దెకు గదులు తీసుకొని పుస్తకాలు విక్రయిస్తూ కొత్త దందాకు తెర తీశారు.అర్హత కలిగిన జర్నలిస్టు పిల్లలకు సైతం ఫీజులో రాయితీ కల్పించడంలో ప్రైవేటు పాఠశాల యాజమా న్యాలు విముఖత చూపిస్తున్నాయి. యాజమాన్య ప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో కలిసి కమిటీని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఫీజుల విషయంలో ఈ కమిటీ నిర్ణయం తీసుకోవాలి అలాంటిది ఏ ఒక్క పాఠశాలలో అమలు కావడం లేదని కోదాడ నియోజకవర్గం బీసీ యువజన నాయకుడు గడ్డం లక్ష్మీనారాయణ యాదవ్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సూరగాని రాంబాబు, నరేష్, సతీష్, గోపి, గడ్డం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ నగరపాలక సంస్థ 4వ తరగతి ఉద్యోగుల ప్రథమ మహాసభ

ఖమ్మం అర్బన్,జులై12
ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ నాలుగో తరగతి ఉద్యోగుల ప్రథమ మహాసభ ఖమ్మం టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం మున్సిపాలిటీ నుండి టీఎన్జీఎస్ ఫంక్షన్ ఉన్న వరకు బారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం టీఎన్జీవోస్ జిల్లా నాయకులు బుల్లెట్ శ్రీను జండా ఆవిష్కరణ సభ ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో నగర పాలక సంస్థ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నగర అధ్యక్షులు బుర్రీ వెంకటేశ్వర్లు, కార్యదర్శి మల్లెపాక బంగారి సభ నుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా నగర పాలక సంస్థలో నాలుగో తరగతి ఉద్యోగులుగా ఉన్న అనేకమంది చాలీచాలని జీతాలతో కుటుంబ పోషణ జరుపుకుంటున్నారని ప్రభుత్వాలు పాలకులు మారిన నిబద్ధతతో తమ పారిశుద్ధ్య పనులు ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నెరవేరుస్తున్నామని అన్నారు, పాలకులు తమ నాలుగో తరగతి ఉద్యోగాలలో పట్ల వివక్షత చూలుతున్నారని తక్షణమే వివక్షత మాని, పర్మినెంట్ ఉద్యోగస్తులకు రావలసిన న్యాయమైన సమస్య లను పరిష్కరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు .సుదీర్ఘకాలంగా నగరపాలక సంస్థలో పనిచేస్తున్న తమకు ఉచితంగా క్వార్టర్స్ మంజురు చేయాలని , విద్యార్హతను బట్టి ప్రమోషన్స్ ఇవ్వాలని తీర్మానం మహాసభలో రేవతి సెంటర్ నందు గత 50 సంవత్సరాలుగా ఉన్న మున్సిపాలిటీ కోటర్స్ ని పర్మినెంట్ ఉద్యోగులైన వారికి వెంటనే ఇవ్వాలని తీర్మానం చేశారు. అదేవిధంగా ప్రతి ఉద్యోగికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఈ సందర్భంగా తీర్మానం చేయడం జరిగింది అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు. నగర అధ్యక్షులుగా బుర్రి వెంకటేశ్వర్లు,కార్యదర్శిగా మల్లెపాక బంగారి ,కోశాధికారిగా కుక్కల చంద్రశేఖర్, ఉపాధ్యక్షులుగా బచ్చలకూరి సైదులు ,దేవరకొండ రమేష్ ,మహిళా అధ్యక్షులుగా సిహెచ్ గోపమ్మ, నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గ ప్రసాద్, సూర్యం బాబు, కడియాల వీరాస్వామి, పాతకోటి రవి కుమార్, గుంతేంటి వెంకటేష్, మాధవి, సక్కు బాయి తదితరులు నాయకులు ఎన్నుకున్నారు

## సీనియర్ సివిల్ జడ్జి ని సన్మానించిన మాతరం యూత్ అధ్యక్షులు జింకల భాస్కర్



నేరేడుచర్ల (జనంసాక్షి) : పెంచికల్ దిన్నె గ్రామంలో హుజూర్నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసినటు వంటి సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్ కుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ లను శాలువాతో సన్మానించిన మాతరం యూత్ అధ్యక్షులు జింకల భాస్కర్. ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యాయ పరమైన సలహాలు, సూచలను రైతుల భూముల గురించి మరియు వాల్టా చట్టాల గురించి గ్రామాల్లో సదస్సులు నిర్వహించడం ద్వారా ప్రజల్లో అవగాహన పెరిగి సమస్యల ను కోర్ట్ పరిది లోకి రాకుండా మన సమస్యలని మనమే పరిష్కరించుకోవచ్చు.అని తెలియజేసే కార్యక్రమాలను ప్రజలకు తెలిసే విధంగా న్యాయ విజ్ఞాన సదస్సులను నిర్వహించడం చాలా శుభ పరిణామం అని కొని యాడారు. వారి యొక్క విలువైన సమయాన్ని ప్రజల కు అందించడం అనేది చాలా గొప్ప మనసును చాటుకోవడమే అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో మాతరం యూత్ సభ్యులు కొప్పు రామకృష్ణ, సతీష్, క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు, న్యాయవాది సుంకర క్రాంతి కుమార్, బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ సుంకర ప్రదీప్తి,జక్కుల వీరయ్య నగేష్ రాథోడ్, పాల్గొన్నారు.

## నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడిగా బిషప్ సుదర్శనం



**కోదాడ టౌన్ జూలై 12 (జనంసాక్షి):** కోదాడ నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ అధ్యక్షులుగా బిషప్ డాక్టర్ జె సుదర్శనం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సూర్యాపేట జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ ఎలక్షన్ బోర్డు చైర్మన్ సాయిని జాకబ్ తెలిపారు.కోదాడ నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ గత కమిటీ కాలపరిమితి ముగియడంతో పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షుడు కె.శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఈ నూతన కమిటీ ఎన్నికను కోదాడ పట్టణంలోని బేతేలు గాస్పెల్ చర్చిలో నిర్వహించారు.కోదాడ నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా కె. జోసెఫ్, ప్రధాన కార్యదర్శిగా రూఫస్ నాయక్, ఉపాధ్యక్షులుగా రామారావు, షేక్ కోర్నెలి, జాయింట్ సెక్రటరీ బి.గాబ్రియేలు, ట్రెజరర్ పరంజ్యోతి, చీఫ్ కోఆర్డినేటర్ ఆర్.జోసెఫ్ రాజు,ఆర్గనైజర్ యేసుపాదం, గౌరవ సలహాదారులు ఆర్.ప్రకాష్, కోఆర్డినేటర్ జె. సామ్యేలు,ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా సంతోష్ పాల్, జాషువారాజు, వినోద్, జాన్ మహేందర్, డేవిడ్ సన్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బిషప్ డాక్టర్ జె సుదర్శనం మాట్లాడుతూ, నియోజకవర్గంలోని పాస్టర్ల సంక్షేమం కొరకు ప్రయత్నిస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, అన్ని మండలాల పాస్టర్లు పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ జిల్లా నల్లగొండ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కందిమళ్ల నాగమణి రెడ్డి

**నల్గొండ, జులై 12(జనంసాక్షి):**
మహిళా కాంగ్రెస్ కమిటీ నల్లగొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నల్లగొండ పట్టణానికి చెందిన కందిమళ్ల నాగమణి రెడ్డిని జిల్లా కాంగ్రెస్ కమిటీ మహిళా విభాగం అధ్యక్షురాలు గోపగాని మాధవి నియమించారు.శుక్రవారం తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు , సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా నాగమణి రెడ్డి మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, నల్లగొండ జిల్లాలోని ఎంపీ, ఏమ్మెల్యే లు,ఏమ్మెల్సీ,కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్ ,జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి, నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మహిళా కాంగ్రెస్ కమిటీ సభ్యులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



### భారతీయ సంప్రదాయం వస్త్రధారణకు

# పెట్టింది పేరు రామ్ రాజ్ కాటన్

**సూర్యాపేటలో నూతన బ్రాంచ్ ఏర్పాటు చేయడం అభినందనీయం**

**మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి**




సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
భారతీయ సాంప్రదాయ వస్త్రధారణకు పెట్టింది పేరు రామ్ రాజ్ కాటన్ అని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు.శుక్రవారం రాత్రి జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన రామ్ రాజ్ కాటన్ నూతన షోరూమ్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.రామ్ రాజ్ కాటన్ అందించే వస్త్రాలు భారతీయ సంస్కృతిని ప్రతిబింబిస్తాయని అన్నారు. రామ్ రాజ్ కాటన్ వస్త్రాల కొరకు చాలామంది హైదరాబాద్ వంటి మహానగరాలకు పని కట్టుకొని వెళ్తుంటారని అన్నారు.అలాంటి వినియోగదారులకు దూరాభారాన్ని తగ్గించేందుకు సూర్యాపేటలోనే రామ్ రాజ్ కాటన్ బ్రాంచిని ఏర్పాటు చేయడం అభినంద నీయమన్నారు. అందుబాటు ధరల్లో నాణ్యమైన వస్త్రాలను అందించి వినియోగదారుల మన్ననలు పొందాలని యాజమాన్యానికి సూచించారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన రామ్ రాజ్ కాటన్ నూతన షో రూమ్ ను పట్టణ,పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో యెల్లె వెంకన్న, అనసూర్య, రామ్ రాజ్ కాటన్ చైర్మన్ కె.ఆర్ నాగరాజు, మేనేజర్ వెంకట్, ప్రాజెక్టు హెడ్ కన్నన్, మున్సిపల్ కౌన్సిలర్ల కెక్కిరేని శ్రీనివాస్, భైరు శైలెందర్, కొండపల్లి నిఖిల దిలీప్ రెడ్డి, ఎలిమినేటి అభినయ్, జహీర్, రాపర్తి శ్రీను, వేములకొండ పద్మ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజద్ అలీ, నాయకులు చకిలం రాజేశ్వర్ రావు, రుద్రంగి రవి, పొలగాని బాలు గౌడ్ తదితరులు ఉన్నారు.



## పారిశుధ్య కార్మికులకు నిత్యావసర వస్తువుల వితరణ

కారేపల్లి, జూలై12(జనంసాక్షి) :
పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వం 6 నెలల వేతనాలు రాక ఇబ్బందులు పడుతుండటంతో వారికి సింగరేణి గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యులు బీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లానాయకులైన ఎస్కె.గౌసుద్దీన్ నిత్యావసర వస్తువులను అందజేశారు. గ్రామాల్లో పారిశుధ్యం పనులు చేస్తూ ప్రజలను కాపాడుతున్న కార్మికులకు వేతనాలు రాక అవస్థలు తెలుసుకోని వారికి 50 కేజీల బియ్యంతో పాటు నిత్యావసర వస్తువులు అందజేసినట్లు గౌసుద్దీన్ తెలిపారు. ప్రభుత్వం చిన్న ఉద్యోగులు, కార్మికుల వేతనాల విడుదలలో జాప్యం చేయవద్దని వారికి నెలనెల వేతనాలు అందేలా ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జీపీ కార్మికులు దిండు లచ్చయ్య, బోళ్ల కొమరయ్య, సుల్తానా, యాదగిరి, ఉమా, పద్మ, శ్రీను, తిరుపతయ్య, ఆదెర్ల గౌతమ్, అచ్చయ్య పాల్గన్నారు.

## ఫ్యాన్ రెక్కలు తగిలి వ్యక్తి మృతి



కారేపల్లి, జూలై 12 (జనంసాక్షి):
నడుస్తున్న ఫ్యాన్ రెక్కలు తగిలి వ్యక్తి మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం సూర్యతండాలో శుక్రవారం చోటుచేసుకుంది.
పోలీసుల కథనం ప్రకారం సూర్యతండాకు చెందిన జర్పుల శంకర్(55) రైల్వే కూలి పని చేస్తుంటాడు. సూర్యతండాలో పూరిగుడిసెలో నివాసం ఉంటున్నాడు. భార్య కూతురు నివాసం ఉండే భాగ్యనగర్తండాకు వెళ్ళింది. ఈక్రమంలో శుక్రవారం కూలీ పని వెళ్లివచ్చిన శంకర్ అలసటతో ఇంట్లో ఫ్యాన్ వేసుకోని నిద్రించే క్రమంలో ప్రమాదావశాత్తు ఫ్యాన్ రెక్కలు మెడకు తగలటంతో మెడకు రెక్కలు కోసుక పోయి అక్కడి అక్కడే కుప్పకూలి పోయాడు. ఇంట్లో ఫ్యాన్ తిరుగుతున్న చప్పుడు అవుతుండటంతో బంధువులు గుడిసెలో చూడగా శంకర్ క్రింద పడి ఉండటంతో మెడకు గాయం అయి మృతి చెంది ఉన్నాడు. దీనికి సంబంధించి భార్య ఈరి పిర్యాదు మేరకు కారేపల్లి ఎస్సై ఎన్.రాజారాం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి..

### మున్సిపల్ చైర్మన్ ప్రకాష్

నేరేడుచర్ల (జనంసాక్షి):
పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఇంటిలో మురికి నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని మునిసిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ అన్నారు. శుక్రవారం మునిసిపల్ పరిధిలోని పలు వార్డుల్లో డ్రైడే – ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇండ్లలోని మురికి నీటి నిలువలు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరుచుకోవాలని, ప్రస్తుత తరుణంలో సీజన్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున డెంగ్యూ, మలేరియా వంటి జ్వరాలు నుండి ముందస్తు జాగ్రత్తలు పాటించాలని ప్రజల కు సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ యెడ వెల్లి. అశోక్ రెడ్డి కౌన్సిలర్లు రణపంగ. నాగయ్య, షేక్ షహనాజ్, ఎస్కే బాషా, తాలూరి సాయిరాం, కొదమగుండ్ల సరిత,భానోత్ లలిత, నూకల సుగుణమ్మ మరియు వార్డు అధికారులు, మునిసిపల్ కార్యాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది,ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అశ్రమపారశాలలో పండగలా వనమహోత్సవం

### పర్యావరణ సమతుల్యతకు మొక్కలు నాటుదాం



కారేపల్లి, జూలై12(జనంసాక్షి) : ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల రేలకాయలపల్లి లో శుక్రవారం వనమహోత్సవాన్ని పండుగలా జరిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాఠశాల ఆవరణంతో పాటు రహదారి ఇరువైపుల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం కల్తి కాంతారావు మాట్లాడుతూ పర్యవరణ సమతుల్యత దెబ్బతినటంతో పాటు మానవ జీవనంలో తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. మొక్కలు నాటడం వల్ల అటవీ ప్రాంతం పెరగి వర్షాలు కురుస్తాయని దీంతో పర్యవరణం బాగుపడుతుందన్నారు. అడవులు అంతరించి అడవి జంతువులైన కోతులు పంటపోలాలు, నివాసాలపై దాడి చేస్తున్నాయన్నారు. వాటి బెడద తొలగాలంటే రహదారులకు ఇరువైపుల చెట్లు నాటడం ప్రత్యామ్నాయమార్గమన్నారు. ప్రతి విద్యార్థి తమ పుట్టిన రోజున ఒక మొక్కను నాటాలని విద్యార్థులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ వార్డెన్ బి.ఈరన్న, పాఠశాల ఉపాధ్యాయులు డిఎస్. నాగేశ్వరరావు, బి.వెంకటేష్, ఏ.దేవ్ సింగ్, మాన్సింగ్, ఎం.రాంబాబు, బి.సక్రాం, జి.వీరన్న, సిహెచ్. వెంకటేశ్వర్లు, డి.తార బి.పద్మ, పీఈటి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## అసైన్డ్ భూమి అక్రమణలు తొలగించాలి

### అసెన్డ్ పట్టా ఇచ్చిన పేదలకు భూమి చూపాలి : అఖిల పక్షం





కారేపల్లి, జూలై12(జనంసాక్షి) :
కారేపల్లి మండలం కమలాపురం రెవిన్యూ గ్రామ పరిధిలో పేదలకు చెందిన ఆసైన్డ్ భూమి అక్రమణలకు గురైందని దానిని లబ్ధిదారులైన పేదలకు ఇవ్వాలని అఖిల పక్ష నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం కారేపల్లి వైఎస్ఎన్ గార్డెన్లో ప్రభుత్వం అసైన్డ్ భూమి పట్టా ఇచ్చి భూమి చూపని వారితో అఖిల పక్షానాయకులు సమావేశమైనారు. ఈసంధర్బంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్, ఎన్డీ జిల్లా నాయకులు వై.ప్రకాష్, మాస్లైన్ నాయకులు గుగులోత్ తేజానాయక్లు మాట్లాడుతూ కమలపురం రెవిన్యూ పరిధిలోని సర్వే నెం. 147లో 112 ఎకరాలు అసైన్డ్ భూమి ఉందని దానిలో 1995 సంవత్సరంలో చీమ్నాతండా, బటితండా లకు చెందిన 18 మంది పేదలకు 80 ఎకరాలు ప్రభుత్వం ఆసైన్డ్ పట్టా ఇచ్చిందని తెలిపారు. మిగిలిన అసైన్డ్ భూమి 32 ఎకరాలలో 10 ఎకరాలు రోడ్డు క్రింద పోగా మిగిలినా 22 ఎకరాలను 2011లో మేకలతండా, దుబ్బతండా చెందిన పేదలతో పాటు లంగిపోయిన నక్సల్స్కు పునరావాసం క్రింద పంపిణి చేసిందన్నారు. భూమి పట్టాలిచ్చిన అధికారులు వాటికి హద్దులు చూపక పోవటంతోలబ్ధిదారులు సాగు చేయలేదు. దీనిని అసరా చేసుకున్న కొందరు గిరిజనేతరులు, పట్టాలున్నా గిరిజనులు ఆసైన్డ్భూమిని అక్రమించుకున్నారన్నారు. అట్టి భూమిపై హక్కులున్న పేదలు వెళ్ళితే వారిపై దౌర్జన్యం చేస్తుండటంతో బాధితులు అఖిల పక్షాన్ని ఆశ్రయించారన్నారు. దీనిపై చర్చించిన అఖిల పక్ష నాయకులు, ప్రజాప్రతినిధులు తహసీల్దార్ ఎస్.సురేష్కుమార్ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఆసైన్డ్ భూమి అక్రమణలు తొలగించి పట్టాలున్నా పేదలకు ఇవ్వాలని వినతిలో కోరారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ మాలోత్ కిషోర్, సీపీఎం నాయకులు ముండ్ల ఏకాంబరం, మాస్లైన్ నాయకులు దారావత్ సక్రు, తాటి పాపారావు, గ్రామపెద్దలు గుగులోత్ మంగ్యా, బానోత్ రాములు తదితరులు పాల్గన్నారు.

## విశ్వనాధపల్లి పాఠశాలకు బీరువాల వితరణ



కారేపల్లి, జూలై12(జనంసాక్షి) :
కారేపల్లి మండలం విశ్వనాధపల్లి హైస్కూల్కు ఎన్ఆర్ఐ చెరుకూరి వేణుమాధవ్ రెండు ఇనుప బీరువాలను వితరణ చేశారు. వీటిని గ్రామస్తులు శుక్రవారం హైస్కూల్ హెచ్ఎం పద్మకు అందజేశారు. ఎన్ఆర్ఎస్ వేణుమాధవ్ తన తల్లి దండ్రులైన చెరుకూరి నర్సింహారావు-ధనలక్ష్మిల జ్ఞాపకార్థం వివిధ సేవాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కారేపల్లి క్రాస్రోడ్ ప్రయాణికుల సౌకర్యార్ధం రూ. 3 లక్షల వ్యయం తో బస్ షెల్టర్ నిర్మాణం చేసి దానిలో బల్లాలు ఏర్పాటు చేయించారు. తన స్వగ్రామంలో జరిగే కార్యక్రమాలను తన వంతు సాయం అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న చెరుకూరి వేణుమాధవ్ను గ్రామస్తులు అభినందిస్తున్నారు. బీరువాల అందజేత కార్యక్రమంలో గ్రామపెద్దలు మేదరమట్ల ప్రేమ్కుమార్, తాతా వెంకటేశ్వర్లు, తాతా రవికుమార్, హెచ్ఎం పద్మ, ఉపాధ్యాయులు ఉన్నారు.

## జి. వి అకాడమీ లో "రైనీడే" వేడుకలు

మధిర ఆర్సి,జులై12((జనంసాక్షి)
మధిర జి. వి అకాడమీ పాఠశాల నందు "రైనీడే" సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. నర్సరీ నుండి 5వ తరగతి విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు "రైనీడే" యొక్క ఆవశ్యకతను పాఠశాల చైర్మన్ గోపీచంద్.వెంపటి విద్యార్థులకు వివరించారు.వర్షాకాలంలో విద్యార్థులు తీసుకోవలసిన జాగ్రత్తలు,వర్షాల యొక్క ఆవశ్యకతను,వర్షాకాలంలో వచ్చే వ్యాధులు, వాటికి తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ టి.శ్రీనివాసరావు, జోనల్ హెడ్ ఎస్. రాజేశ్వరి,బ్రాంచ్ హెడ్ యండి. నహర్ సుల్తానా, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మర్రిగూడ ఎంపీపీ, జెడ్పిటిసి, ఎంపీటీసీలను ఘనంగా సన్మానించిన మునుగోడు ఎమ్మెల్యే



మర్రిగూడ, జూలై 12, జనంసాక్షి:
మర్రిగూడ మండల ఎంపీపీ ,జడ్పిటిసి, ఎంపీటీసీ సభ్యులను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఘనంగా సన్మానించారు, ఐదు సంవత్సరాల పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాద్ ఎమ్మెల్యే నివాసంలో సభ్యులు మునుగోడు ఎమ్మెల్యే రెడ్డి రాజగోపాల్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది, ఎంపీపీ జడ్పిటిసి ఎంపిటిసి సభ్యులకు శాలువలతో ఘనంగా సన్మానం సన్మానం చేయడం జరిగింది, కార్యక్రమంలో మర్రిగూడ మాజీ ఎంపీపీ గండికోట రాజమణి హరికృష్ణ, మాజీ జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు వినమనేని శోభా రవీందర్ రావు, సిలువేరు విష్ణు, బంతిలాల్, తుమ్మల వరప్రసాద్, ఏర్పుల శ్రీశైలం,నాయకులు మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలు అనిల్ రెడ్డి, మర్రిగూడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాందాస్ శీను, మేతరి యాదయ్య, లెంకలపల్లి మాజీ సర్పంచ్ పాక నగేష్ తదితరులు పాల్గొన్నారు.

### అంతర్గత సి,సి రోడ్లు ,అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణాలకు

## నిధులు మంజూరు చేయండి

**జింకల బెడద నుండి పంటలను కాపాడండి**

**ప్రజా సమస్యలపై మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి వినతి పత్రం అందజేత**

మర్రిగూడ, జూలై 12, జనంసాక్షి:
మర్రిగూడ మండలం లోని దామెర బీమనపల్లి గ్రామ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి యువనాయకుడు మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బంజారాహిల్స్ లోని శుక్రవారం



ఆయన నివాసంలో మాజీ నల్గొండ జిల్లా ఫైనాన్స్ కమిటీ మెంబర్ జెడ్ పి టి సి పాశం సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సిలివేరు విష్ణు కలిశారు ,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దామెర బీమనపల్లి గ్రామంలో రోడ్లు చెడిపోవడం వలన వర్షం పడితే నీరు నిల్వ ఉండి ప్రజల రాకపోకలకు అంతరాయం కలుగుతుందని అదేవిధంగా దోమలు ,ఈగలు వాలి ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉన్నదని ఉన్నారు అందుకని అంతర్గత సి,సి రోడ్లను మంజూరు చేయాలని అన్నారు, అదేవిధంగా డ్రైనేజ్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కి నిధులు మంజూరు చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ కచ్చితంగా గ్రామ అభివృద్ధి కి సహకరిస్తానని హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గండికోట రాజమణి హరికృష్ణ, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు,మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, , పాక నగేష్, యాదయ్య, బంతిలల్, శ్రీశైలం, మరియు తదితరులు ఉన్నారు.



## నెంబర్ ప్లేట్ లేని వాహనాలను నడిపినట్లయితే సీజ్ చేస్తాం..

### ఎస్సై ఏడుకొండలు..

తుంగతుర్తి జులై 12 (జనంసాక్షి): నెంబర్ ప్లేట్ లేని వాహనాలను నడిపినట్లయితే వాటిని సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని ఎస్సై ఏడుకొండలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నెంబర్ ప్లేట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనాలను స్వాధీనం చేసుకుని స్టేషన్కు తరలించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్తో పాటు విధిగా హెల్మెట్ ధరించి వాహనాల పై ప్రయాణం చేయాలన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే మైనర్లతోపాటు తల్లిదండ్రులపై కూడా కేసులు నమోదు చేస్తామన్నారు.

## రేషన్ దుకాణం ఆకస్మిక తనిఖీ

మునగాల, జూలై 12(జనంసాక్షి):
మండల పరిధిలోని కృష్ణానగర్ లోని 4013016 నెంబర్ గల రేషన్ దుకాణాన్ని మునగాల మండల తహసీల్దార్ వి. ఆంజనేయులు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. రేషన్ దుకాణంలో నిల్వ ఉన్న బియ్యం, రికార్డుల్లో నమోదు అయిన వివరాలు పరిశీలించారు. రేషన్ బియ్యంతో అక్రమ వ్యాపారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామారావు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆటో యూనియన్ అధ్యక్షుడు కెవిఆర్ ఆకస్మిక మృతి

పెనుబల్లి, జులై 12(జనం సాక్షి )
పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామానికి చెందిన ఆటో యూనియన్ అధ్యక్షలు కొనకాల చిన్న వెంకటేశ్వరరావు(కె వి ఆర్ ) గురువారం బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించారు,ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించే కొనకాల వెంకటేశ్వరరావుఆకస్మికంగా మరణించడతో ఆ కుటుంబం పెద్ద దిక్కుని కోల్పోయింది,



అతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు అందరితో కలుపుగోలుగా తిరిగే కెవిఆర్ మరణించాడనే వార్తతో లంకపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి,కె వి ఆర్ మృతి పట్ల ఆటో యూ ని ఎన్ సభ్యులు సంతాపం వ్యక్తం చేశారు.

## శ్రీ సాయినాధునికి తేనె, నెయ్యితో అభిషేకం , అష్టలక్ష్మీ హెూమం

ఖమ్మం టౌన్,జులై12(జనంసాక్షి)
ఖమ్మం నగరంలోని గాంధీచౌక్ వరప్రదాత షిర్డిసాయి మందిరంలో 11 రోజుల పాటు నిర్వహించనున్న గురుపౌర్ణమి వేడుకలు 2వ రోజు శ్రీ సాయినాధునికి తేనె, నెయ్యితో "అభిషేకం" శ్రీ సత్యసాయి భజన మండలి, ఖమ్మం వారిచే "నగర సంకీర్తన" గణపతి పూజ , మంటప ఆరాధన , అష్టలక్ష్మీ హెూమం , సాయి హారతులు , నీరాజన మంత్రపుష్పము , చతుర్వేదస్వస్తి , పవళింపుసేవ , భజన కార్యక్రమం . ఈ కార్యక్రమంలో వరప్రదాత షిర్డిసాయి మందిర్ కమిటి చైర్మన్ డాక్టర్ వేములపల్లి వెంకటేశ్వరరావు, సెక్రటరీ అర్వపల్లి నిరంజన్, కోశాధికారి కురువెళ్ళి వెంకట జగన్మోహన్ రావు , పొట్టి ప్రసాద్ , కాకరపర్తి సూరి , భజన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



## సమస్యల సుడిగుండంలో కస్తూర్బా పాఠశాల

కస్తూర్బా పాఠశాలలో మెరుగైన విద్య, హాస్టల్ వసతి ఉండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల చేర్పించడంపై పోటీపడి మరి చేర్పిస్తున్నారు, కానీ దీనికి అనుగుణంగా పాఠశాలలో మౌలిక వసతులు ఏర్పాట్లు అధికారులు పూర్తిగా విఫలమయ్యారు, కస్తూర్బా పాఠశాలలో ఇంటర్ విద్యార్థులకు కలుపుకొని సుమారు 340 మంది విద్యార్థులు ఉన్నట్లు తెలుస్తుంది. పాఠశాల కోసమే నిర్మించిన గదులు ఇప్పటికే చాలీచాలనట్లుగా ఉన్నాయి, దీనికి తోడు గత సంవత్సరం నుండి ఇంటర్ కళాశాలను అదనంగా ఏర్పాటు చేయడంతో దాదాపు ఎంపీసీ, బైపీసీ గ్రూపులలో 60 మంది విద్యార్థులు చేరడంతో గదులు సరిపోక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం ఇంటర్ కళాశాల ఏర్పాటు చేసింది గాని భవనాన్ని నిర్మించడం మర్చిపోయింది, కళాశాలకు సంబంధించిన గదులు లేవు, ల్యాబ్, డైనింగ్ హాల్, లేకపోవడంతో ఇంటర్ విద్యార్థులు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. కస్తూర్బా పాఠశాలలో సమస్యలు తిష్ట వేసి కూర్చున్నాయి, పాఠశాలలో నీటి సమస్య అధికంగా ఉండడంతో విద్యార్థులు ఇబ్బందుల పాలవుతున్నారు, రాత్రి వేళలో కరెంటు పోతే విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ కాలం వెలదీస్తున్నారు, సీసీ కెమెరాలు సరిగ్గా పనిచేయకపోవడంతో విద్యార్థుల రక్షణపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, పాఠశాలలో విద్యార్థులకు డైనింగ్ హాల్ కూడా లేకపోవడంతో భోజనం చేయడం కూడా ఇబ్బంది అవుతుందని విద్యార్థులు తెలుపుతున్నారు, తక్షణమే మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సమస్యను పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు వేడుకుంటున్నారు

## 42వ డివిజన్ లో డ్రై డే ఫ్రై డే

ఖమ్మం టౌన్,జులై12(జనంసాక్షి)
రాష్ట్ర వ్యవసాయ సహకార చేనేత శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారి ఆదేశానుసారం 42వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ శ్రీమతి పాకలపాటి విజయ నిర్మల శేషగిరి గారు ఆధ్వర్యంలో ఇంటి తిరుగుతూ డ్రై డే ఫ్రై డే కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో డివిజన్ కార్పొరేటర్ డివిజన్ ప్రజలకు దోమల వల్ల సోకే వ్యాధులు, వాటి నియంత్రణ, సొసైటీలో నీటి నిల్వ పద్ధతులు, స్వీయ రక్షణ పద్ధతులు, స్వచ్ఛమైన వాతావరణం, తాగునీరు ప్రాధాన్యత గురించి



డివిజన్ లో అవగాహన కల్పించడం జరిగిందిఇంటి చుట్టూ పక్కల పారేసి వస్తువల్లో వర్షం నీరు నిలువ ఉండకుండా చూసుకోండి.అలాగే ఇంట్లో ఉన్న ట్యాంక్, బారెల్, డ్రంగ్స్లోని నీటిని 7 రోజులకోకసారి తప్పనిసరిగా శుభ్రంగా కడగాలి.ఏడిస్ దోమలు పగటిపూట కూడతాయి. కాబట్టి పిల్లలు, వృద్ధులు, మధ్యాహ్నం విశ్రాంతి తీసుకునే మహిళలు దోమ తెరలు ఉపయోగించాలి. ఈ కార్యక్రమం లో డివిజన్ ప్రెసిడెంట్ గౌస్ పాషా.%ాా% లు చంద్రకళ,అనిత్,పర్వీన్,తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలి

**వినతిపత్రం అందించిన గిరిజన సంఘం నేతలు - సమస్యలు వివరించిన భూక్యా వీరభద్రం**



ఖమ్మం ఆర్సి,జులలలై12((జజనంసాక్షి)
దేశంలో గిరిజన హక్కులకు భంగం కలగకుండా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవాలని గిరిజన చట్టాలను కాపాడే విధంగా జాతీయ గిరిజన కమిషన్ కృషి చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కలెక్టరేట్ లో జరిగిన జాతీయ గిరిజన కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అధికారికంగా ప్రభుత్వ అధికారుల సమావేశం నిర్వహించారు, గిరిజన సమస్యలపై వివిధ శాఖలతో సమీక్ష నిర్వహించారు, ఈ సందర్భంగా గిరిజన సమస్యలపై భూక్యా వీరభద్రం అనేక అంశాలు కమిషన్ సభ్యుల దృష్టికి తీసుకొచ్చారు, పోడు భూముల సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు, ఆశ్రమ పాఠశాలలో ఉన్న సమస్యను పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని, కోరారు, అటవీ నియమాల చట్టంతో గిరిజన చట్టాలకు భంగం కలిగే ప్రమాదం ఉందని వెంటనే అటవీ నియమాలు చట్టాన్ని రద్దు చేసే విధంగా జాతీయ గిరిజన కమిషన్ కృషి చేయాలని అన్నారు, రాష్ట్రాల విభజన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చేసిన విభజన చట్టంలో బయ్యారం హక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయలేదని, ఇప్పటికైనా ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు చర్యలు చేపట్టి ఏజెన్సీ ప్రాంత గిరిజన బిడ్డలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ,అలాంటి కృషి చేయాలని కోరారు, బెస్ట్ అవైలబుల్ పథకం కింద ప్రైవేట్ స్కూలుకు కేటాయించే సీట్ల సంఖ్యను పెంచాలని స్కాలర్షిప్ పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామ పంచాయతీలో పెండింగ్ లో ఉన్న బిల్లులు విడుదల చేయాలని గిరిజన సంఘం జిల్లా నాయకులు ఉసిరికాయలపల్లి మాజీ సర్పంచ్ భానోత్ బన్సీలాల్ కమిషన్ సభ్యుల దృష్టికి తీసుకొచ్చారు, వివిధ అంశాలపై మాట్లాడారు. గిరిజన సంఘం లేవనెత్తిన అనేక అంశాలపై జిల్లా కలెక్టర్ ముజమీల్ ఖాన్, అటవీశాఖ అధికారులతో మాట్లాడించారు, కారేపల్లి ప్రాథమిక వైద్యశాలకు గిరిజన సంఘ విజ్ఞప్తి మేరకు 108 మంజూరి చేశారు, వినతి పత్రం ఇచ్చిన వారిలో గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భూక్యా కృష్ణ నాయక్, ధరావత్ నంద్యా నాయక్, జిల్లా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలపై చర్యలు శూన్యం

**పలు దఫాలుగా విన్నవించిన స్పందించని అధికారులు - ఫిర్యాదు చేసిన వారిపై నే కేసులు**

**ప్రజా ప్రతినిధుల ప్రమోయం ఉందనే అనుమానాలు - డాక్టర్ కె.వి. కృష్ణారావు**



ఖమ్మం బ్యూరో, జూలై 12 (జనంసాక్షి)
మున్సిపల్ కార్పొరేషన్ అనుమతులు లేకుండా సాగుతున్న అక్రమ కట్టడాలపై అనేక దఫాలుగా విన్నవించిన అధికారులు స్పందించక పోవడం , ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో భూమిని కబ్జా చేసి , వెంచర్ల రూపంలో నిర్మాణాలు , రోడ్లు .. పైగా ఫిర్యాదు చేసిన వారిపై కేసులు నమోదు చేయడం గమనిస్తుంటే ఇందులో ప్రజాప్రతినిధుల ప్రమోయం ఉందనే అనుమానాలు కలుగుతున్నాయని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కేవీ కృష్ణారావు అన్నారు. శుక్రవారం వివిధ సంఘాల నాయకులతో , బాధితులతో కలిసి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెలుగుమట్ల రెవెన్యూ పరిధిలోని రోటరీ నగర్ అంతర్భాగ శ్రీనగర్ కాలనీ రోడ్డు నెంబర్ 15 లో సర్వే నెంబరు లో 3 ఎకరాల 10 కుంటల స్థలాన్ని 2011లో చేపూరి పద్మ , సంధ్యారాణి లు కొనుగోలు చేశారని చెబుతుండగా మరోవైపు కొందరు ఇది తమ భూమి అని పేర్కొంటూ ఆ భూమిలో బలవంతంగా ప్రవేశించి , మున్సిపల్ కార్పొరేషన్ అనుమతులు లేకుండా , హైకోర్టు జిల్లా కోర్టు లలో తుది తీర్పు పెండింగ్ ఉండగా ఇలా ప్రవేశించి , నిర్మాణాలు చేపట్టడం అమానుషమన్నారు. కమిషనర్ కు దీనిపై గతంలోని ఫిర్యాదు చేసామని, అయినప్పటికీ చర్యలు శూన్యమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సివిల్ మ్యాటర్ కాస్తా శాంతి భద్రతల సమస్యగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు చర్యలు చేపట్టక పోవడం వెనుక ప్రజా ప్రతినిధుల ప్రమోయం ఉందా ఏమిటనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని సందేహాన్ని వ్యక్తం చేశారు. అధికారులే విషయాన్ని నిగ్గు తెల్చాలని కోరారు. రాష్ట్రంలోనే ప్రశాంత వాతావరణ కలిగిన జిల్లా కేంద్రం ఖమ్మంలో ఇటువంటి దౌర్జన్యాలు జరగడం అధికారులు చర్యలు చేపట్టకపోవడం మన ప్రజాస్వామ్య వ్యవస్థలోనే ఉంటున్నామా ? అనేది అర్థం కావడం లేదన్నారు. ఇప్పుడైనా మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సానుకూలంగా స్పందించి ఈ అక్రమ నిర్మాణాలను ఆపు చేయాలని , నిందితుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం సమర్పించిన బృందంలో బి ఎస్ పి జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు , రాష్ట్ర నాయకులు ఉపేంద్ర సాహూ , జిల్లా కార్యదర్శి మిర్యాల నాగరాజు , జిల్లా నాయకులు లాజర్ ,తెలంగాణ ఉద్యమకారులు రాచమల్ల ఉమా యాదవ్ , రెడ్డి బోయిన వరలక్ష్మి , మహాత్మ జ్యోతిబా పూలే సొసైటీ అధ్యక్షులు పెల్లూరి విజయ్ కుమార్ , లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు భానుతు బద్రు నాయక్ , ఎంబీసీ జిల్లా చైర్మన్ బాసాటి హనుమంతరావు , తెలంగాణ ఉద్యమకారులు బాలిన భాస్కర్ రెడ్డి , శ్రీనివాస్ నాయక్ , వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఝాన్సీ , నాయకులు స్పందన , దేవుళ్ళ నాగేశ్వరరావు, తాడోజు వెంకటాచారి , కామన అనంతలక్ష్మి , చౌడం పద్మ , యాలమూడ ధనలక్ష్మి, ఆకారపు కృష్ణవేణి , ముల్లంగి పద్మ ,బాధితులు చేపూరి పద్మ , శ్రావణి ,నైనీషా ,నవజ్యోత్ తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ కు వినతి పత్రం



ఖమ్మం టౌన్,జులై12(జనంసాక్షి)
ఖమ్మం నగరంలో పట్టణాన్ని పరిశుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్యాలు కాపాడుతున్న మున్సిపల్ కార్మికులకు రోగాలు వస్తే ఖమ్మం మయూరి హాస్పటల్లో ఈఎస్ఐ ఏర్పాటు చేశారు కానీ కార్మికులు రోగాలతో అక్కడికి వెళ్తే మందులు ఇచ్చే పరిస్థితి లేదు టెస్టులన్నీ బయటికి రాస్తున్నారని తెలంగాణ ప్రగతిశీల శీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జి రామయ్య ఆరోపించారు, ఈరోజు మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ కి ఈఎస్ఐ హాస్పిటల్, అదే విధంగా కార్మికులకు, రక్షణ పరికరాలు ఇవ్వాలని, పెరిగిన జనాభా అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచాలని డైలీ వేజ్ కార్మిక వ్యవస్థను రద్దు చేయాలని తదితర డిమాండ్ల మీద అసిస్టెంట్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా జి రామయ్య మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు రక్షణ పరికరాలు ఇవ్వకుండా కార్మికుల జీతాలు నుండే పరికరాలు తీసుకోవాలని అధికారులు చెప్పటం విడ్డూరంగా ఉందని వారన్నారు, ఒకవైపు చాలీచాలని జీతాలతో పనిచేస్తూ పట్టణాలు పరిశుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్యాలు కాపాడుతున్న కార్మికులకు మున్సిపల్ అధికారులు రక్షణ పరికరాలు ఇవ్వకుండా వారితో పనిచేస్తున్నారని వారు ఆరోపించారు ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ, చలికి వణుకుతూ, దుమ్ము దూళితో పనిచేస్తున్న కార్మికులకు కనీసం జీతం 26000 చేయాలని వారు డిమాండ్ చేశారు, అదేవిధంగా పట్టణంలో పెరుగుతున్న జనాభా కనుగుణంగా డివిజన్లలో కార్మికుల సంఖ్య పెంచాలని వారు అధికారులను కోరారు ఇప్పటికే సరిపోను కార్మికులు లేక పని భారముతో సతమత మ్మతున్న కార్మికులకు జ్వరం వస్తే సెలవులు ఇచ్చే నాథుడే కూడా లేకుండా పోయాడని వారు విమర్శించారు మున్సిపాలిటీలో కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు ఘోరంగా విఫలమయ్యారని వారు ఆరోపించారు, ఈఎస్ఐ కార్డులు ఉన్న పెద్ద జబ్బులు వస్తే %వంఱ% హాస్పిటల్లో చూడకుండా బయటి హాస్పిటల్ కి పంపిస్తున్నారని వారు అన్నారు, వందలాది మంది కాంట్రాక్ట్ కార్మికులు ఈఎస్ఐ కార్డు వుండి కూడా సరైన ఆస్పటల్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, నియోజకవర్గ మంత్రిగారు వెంటనే జోక్యం చేసుకొని పర్మినెంట్ ఈఎస్ఐ హాస్పిటల్ ని ఖమ్మం లో ఏర్పాటు చేయాలని వారి విజ్ఞప్తి చేశారు డైలీ వేజ్ వ్యవస్థ పేరిట 200 మంది కార్మికులను కాంట్రాక్టర్ల కింద పని చేయించుకుంటున్న కార్మికులకు మున్సిపల్ అధికారులు కాంట్రాక్టు కార్మికులకు ఇస్తున్న వేతనాన్ని పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని వారి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమాలు ఐ ఎఫ్ టి యు నగర అధ్యక్షులు ఎం లక్ష్మీనారాయణ, నగర్ కార్యదర్శి కే శ్రీనివాస్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు దున్న గురవయ్య, కిన్నెర నారాయణ, వీరబాబు, యాదక్క, శ్రీనివాసరావు, రవి, మహేష్, జానీ, పార్ధు, తదితరులు పాల్గొన్నారు.

# స్కాలర్షిప్స్, రియంబర్స్ మెంట్స్ ను విడుదల చేయాలి

## ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి ప్రవీణ్

ఖమ్మం ఆర్సి,జులలలై12((జజనంసాక్షి)
భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ని వేలాదిమంది విద్యార్థులతో ముట్టడించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి. ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 8 వేల కోట్ల రూపాయల పెండింగ్ స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని కోరారు, ట్యూషన్ ఫీజులు చెల్లించాలని ప్రైవేటు యాజమాన్యాలు తీవ్రంగా వేధిస్తున్నాయనీ, వేల రూపాయల ఫీజులు విద్యార్థులు తల్లిదండ్రులు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. గత మూడేళ్లుగా ప్రైవేటు యాజమాన్యాల ఒత్తిడికి, ట్యూషన్ ఫీజులు చెల్లించలేక, పై చదువులకు వెళ్ళలేక 16 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. ప్రజాపాలన అనీ, తమ ప్రభుత్వ ఏర్పాటుతో ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్నారని చెప్పిన ప్రభుత్వం అక్రమంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించమంటే పలు జిల్లాల్లో ఎస్ఎఫ్ఐ నాయకులను అరెస్టులు చేసి, నూతన ప్రమాదకర చట్టాలను విద్యార్థులపై మోపి వేధిస్తున్నారని అన్నారు. ప్రశ్నిస్తే తప్పేంటనీ, తమ హక్కులను కాలరాసే ప్రభుత్వాలపై భవిష్యత్తులోనూ సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. పెండింగ్ స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని నీరుగార్చే చర్యలు మానుకోవాలని తక్షణమే విడుదలకు తగు కార్యాచరణ రూపొందించాలని కోరారు. మెస్ , కాస్మోటిక్స్ చార్జీలు పెంచాలనీ, అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, ప్రభుత్వ విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, కెజి టూ పీజి కామన్ విద్యా విధానం తీసుకురావాలని కోరారు. సమస్య పరిష్కారం చేయకపోతే భవిష్యత్తులో మంత్రుల ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. జిల్లాలో మంత్రులను తిరగనివ్వబోమని అడుగడుగునా అడ్డుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సుధాకర్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు సంగీత జిల్లా ఉపాధ్యక్షులు బెజవాడ సాయి శేషు వంకాయల రాజు సహాయ కార్యదర్శులు ప్రేమ్ కుమార్, దొంతబోయిన వెంకటేష్ జిల్లా కమిటీ సభ్యులు వెంకటలక్ష్మి, వీరేందర్ తిరుమల్, ఉమేష్ ,వెంకట్ నాయకులు వినోద్, మహేష్, తరుణ్ ,స్వాతి, పూజిత, శరణ్య, సత్య, శ్రీలత, కోటేశ్వరి, వైష్ణవి, మనీషా, రాగిణి,నవ్య తదితరులు పాల్గొన్నారు.